క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. కదిరిలోని తన కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ఎన్.పీ.కుంట మండలం చీమలచెరువుపల్లికి చెందిన బెల్లాల సరస్వతమ్మకు రూ.1.40 లక్షలు, రామ్మోహన్‌రెడ్డికి రూ.65 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, వాటర్ షెడ్ చైర్మన్ బయారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమాన్ని ప్రతి గడపకూ వివరిద్దాం

నల్లచెరువు: జగనన్న ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకూ వెళ్లి వివరిద్దామని జెడ్పీటీసీ అనిత, బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథనాయుడు, జేసీఎస్ కన్వీనర్ షమీవుల్లా తెలిపారు. కె.పూలకుంట,అల్లుగుండు గ్రామాల్లో శనివారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం నిర్వహించారు. సర్పంచ్ యూసుఫ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, జిలాన్, మాజీ సర్పంచ్ అక్బర్, రమణ, అక్బర్, నవాజ్ పాల్గొన్నారు.

గ్రామాలకు రహదారి సౌకర్యం



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి: మండలంలోని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. శనివారం నామాల గ్రామం నుంచి గొల్లవాండ్లపల్లి మధ్య తారు రోడ్డుకు, వెంకటంపల్లి ఒంటికొండ గ్రామాల మధ్య ఉన్న కోతిగుట్ట వద్ద నుంచి ఆమిదాలకుంట వరకూ దాదాపు ఏడున్నర కిలోమీటర్ల తారు రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఎంపీపీ అంజిలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు దోలా రామచంద్రారెడ్డి, మేడాపురం, ఓబుళంపల్లి, వెంకటంపల్లి సర్పంచులు రామాంజనేయులు, చెన్నారెడ్డి, జయచంద్రారెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, మేడాపురం సూరి, ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, మాడెం ప్రకాష్‌రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, నారాయణ స్వామి, రామకృష్ణారెడ్డి, నామాల శీన, రామకృష్ణ, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జ్యోతిలత

పుట్టపర్తి: కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జ్యోతిలత శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈమె ధర్మవరం కళాశాలలో గణిత శాస్త్ర అధ్యాపకురాలిగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడికొచ్చారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యాశాఖాధికారి రఘునాథరెడ్డి, సిబ్బంది ప్రిన్సిపాల్‌ను సన్మానించారు.

కేతిరెడ్డిని గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న కేతిరెడ్డి సుప్రియ

ధర్మవరం అర్బన్: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి సుప్రియ ప్రజలను కోరారు. పట్టణంలోని 36వవార్డులో కౌన్సిలర్ చింతా యల్లయ్యతో కలిసి ఆమె శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జగనన్న ఇంటి లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కౌన్సిలర్లు యర్రగుంట్ల భాగ్యలక్ష్మి, కత్తె ఆదిలక్ష్మి, రమాదేవి పాల్గొన్నారు.

రామాలయం నిర్మాణానికి విరాళం

బత్తలపల్లి: ఈదుల ముష్టూరులో రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ రూ.50 వేలు విరాళం అందించారు.

జగన్, బాబు పనితీరు బేరీజు వేసుకోండి





తాడిమర్రిలో మహిళలకు మెగా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, సభకు హాజరైన మహిళలు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

తాడిమర్రి: రాష్ట్రాన్ని ఐదేళ్ల పాలించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనితీరు, రాష్ట్రాన్ని 14 ఏళ్లపాటు పాలించిన చంద్రబాబు పనితీరును బేరీజు వేసుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మహిళలను కోరారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చడం జగన్ నైజమైతే, స్వలాభం కోసం కుటుంబ సభ్యులతో పాటు ప్రజలను మోసం చేసే నైజం చంద్రబాబుది అన్నారు. స్థానిక వైకేపీ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్, ఆసరా, చేయూత లబ్ధిదారులకు శనివారం మెగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో డ్వాక్రా రుణాలు, బ్యాంక్‌ల్లో తాకట్టు పెట్టిన బంగారు రుణాలను మాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే మాఫీ చేయకుండా మోసం చేశాడన్నారు. ఇక 2019లో జగన్ ప్రజల కోసం ఇచ్చిన వాగ్దానాలను (నవరత్నాలు) నెరవేర్చారన్నారు. డ్వాక్రా మహిళల రుణాలను నాలుగేళ్లలో మాఫీ చేస్తానని చెప్పి వైఎస్సార్ ఆసరా కింద 382 సంఘాలకు 3,791 మంది మహిళలకు రూ.12.4 కోట్లు మహిళల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమచేశారన్నారు. అలాగే 45 ఏళ్లు పైబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు నాలుగేళ్లలో 1,938 మంది మహిళలకు రూ.14.4 కోట్లు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారని గుర్తు చేశారు. మహిళలకే అవగాహన ఉంటుందని జగనన్న అమ్మఒడి, జగనన్న చేదోడు తదితర పథకాలు అందిస్తున్నాడని పేర్కొన్నారు.

జగనన్నను మరోసారి చేసుకుందాం

సమస్యలు లేని జీవితం కావాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి మరోసారి జగనన్నను సీఎంను చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మహిళలతో కలసి సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ బండారు బాలమ్మ, వైస్ ఎంపీపీ బీసాని లింగమ్మ, వైకేపీ ఏరియా కో ఆర్డినేటర్ రామేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ మణిమంజిరి, ఏపీఎం సాంబశివుడు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జొల్లిరెడ్డి అశ్వర్థ, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల భాస్కర్‌రెడ్డి, యువజన మండల కన్వీనర్ సిద్దే మోహన్‌రెడ్డి, నాయకులు మదమంచి మల్లికార్జుననాయుడు, యలక శ్రీనివాసరెడ్డి, సల్లాపురం బాలరమణారెడ్డి, బండారు పెద్దఓబిలేసు, సిద్దే ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడులో విజయం నాదే

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



రాప్తాడు: 'రాప్తాడులో విజయం నాదే' అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. శనివారం వైఎస్సార్‌సీపీ రాప్తాడు నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ.. పరిటాల సునీత ఇచ్చిన అనేక హామీలు నియోజకవర్గ చరిత్రలో కలిసిపోతే.. వాటిని నిజం చేసి చూపించినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తనను భారీ మోజార్టీతో గెలిపిస్తారని వెల్లడించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో రాప్తాడులో మళ్లీ బరిలో నిలుస్తున్నానని పేర్కొన్నారు. పేరూరు డ్యాంకు నీళ్ల తీసుకొచ్చి, రామగిరిలో వేలాదిమంది పేద రైతులకు ఉచిత బోర్లు వేయించినట్లు తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించేందుకు గార్మెంట్స్ పరిశ్రమల ఏర్పాటుకు భూములు కేటాయించామన్నారు. 10 వేల మంది మహిళా పాడి రైతుల కోసం అమ్మ డెయిరీ ఏర్పాటు చేశామని వెల్లడించారు. 17 వేల ఇళ్లు మంజూరు చేయగా.. 20 వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. మరో 10 వేల ఇళ్లకు డీపీఆర్ మంజూరైందని గుర్తు చేశారు. డీబీటీ, నాన్ డీబీటీ కింద నియోజకవర్గంలో రూ.3 వేల కోట్లను ప్రజలకు పంపిణీ చేశామన్నారు. నియోజకవర్గంలో ప్రతి చెరువుకూ నీరు ఇచ్చామన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా చెరువులకు నీరందించి, మరువ పారించామన్నారు. రూ.117 కోట్లతో 110 గ్రామాలకు పీఏబీఆర్ నీరు తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పనులు వేగవంతగా జరుగుతున్నాయన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి 48 గ్రామాలకు నీరు తీసుకొస్తున్నామన్నారు. రోడ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నట్లు గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన రోడ్ల పనుల టెండర్లను దక్కించుకున్న పరిటాల కుటుంబం, బంధువులు ఆ పనులు జరగకుండా అడ్డుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలో సాగు, తాగు నీటి సమస్యను పరిష్కరించేందుకు మూడు రిజర్వాయర్లను మంజూరు చేయించుకున్నామని తెలిపారు.

గార్మెంట్స్ పరిశ్రమతో ఉపాధి

రామగిరి మండలంలో 1,500 కోట్లతో 300 మెగావాట్ల సోలార్ హైబ్రిడ్ పవర్ ప్లాంటు తీసుకొచ్చాన్నారు. కనగానపల్లి మండలంలో రూ.5 వేల కోట్లతో 1,050 మెగావాట్ల సోలార్ ఉత్పత్తి కేంద్రాన్ని తెరిపిస్తున్నామన్నారు. గార్మెంట్స్ పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల నియోజకవర్గంలో వేలాది మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో రూపురేఖలు మారబోతున్నాయన్నారు. వేల కుటుంబాలను బతికించడానికి మళ్లీ జగనన్న రావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

బత్తలపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పోట్లమర్రి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, తమ ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ తమను మరోసారి ఆదరించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలనే కాక అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని ఆ పథకాలన్నీ కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ఆయన కోరారు. టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అన్నీ బోగస్ అని వారు అధికారంలోకి వస్తే వైఎస్సార్‌సీపీ అమలు చేస్తున్న పథకాలన్నీ రద్దు చేస్తారని ప్రజలకు వివరించారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సర్పంచు అక్కిం దామోదర్, ఎంపీటీసీ సభ్యులు తప్పెట ఆంజనేయులు, ఉప సర్పంచు కొళ్లమొరం చెన్నక్రిష్టారెడ్డి, నాయకులు హనుమంతరెడ్డి, వెంకటరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, బాలనరసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వీరారెడ్డి, దామోదర్‌రెడ్డి, దినేష్‌కుమార్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీశైలం హరిగౌడ్, దామోదర్‌గౌడ్, అరవింద్‌గౌడ్, కురుబ గుర్రప్ప, కమతం ఆంజనేయులు, చింతాకు లింగప్ప, లక్ష్మీనారాయణ, ముత్యాలప్ప, నాగార్జునరెడ్డి, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం



బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం చేస్తున్న నాయకులు

కనగానపల్లి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని మళ్లీ అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందమని ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతి తెలిపారు. శివపురం గ్రామంలో శనివారం వైఎస్సార్‌సీపీ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం భానుకోట గ్రామంలో పర్యటించి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆదేశాలతో బాధితులకు ఆర్థికసాయం చేశారు. అనంతరం యలకుంట్ల గ్రామంలో పర్యటించి రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, నాయకులు నాగముని, సుధీర్ రెడ్డి, రమణారెడ్డి, రాజప్ప, పరంధామరెడ్డి, రామలింగారెడ్డి, ఎంపీటీసీలు క్రిష్టారెడ్డి, ఆదినారాయణరెడ్డి, సర్పంచ్‌లు అంజినప్ప, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 149 కేసుల పరిష్కారం



లాక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి రాకేష్

పుట్టపర్తి అర్బన్: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 149 కేసులు పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ పేర్కొన్నారు. ఇందులో ఐపీసీ కేసులు 79, ఎంసీ 2, మద్యం 7, ఎస్‌టీసీ 52, బ్యాంక్ పీఎల్‌సీ కేసులు 9 పరిష్కరించారు. ఇందులో ఫైన్ విధించిన మొత్తం రూ.1,59,500, సీజ్డ్ మొత్తం రూ.38,200, ఎస్‌టీసీ కింద రూ.10,400 బ్యాంక్ ప్రీ లిటిగేషన్ కింద రూ.96,500 చెల్లింపుతో కేసులు పరిష్కారయ్యాయి. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి గంగిరెడ్డి, న్యాయవాదులు రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి, యధుభూషణ, ప్రసాద్, కృష్ణమూర్తి, నాగేంద్ర, ఇందిర, హరికృష్ణ, శ్రీనివాసులు, ఎస్ఐ సురేష్‌బాబు పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 182 కేసులు పరిష్కారం అయ్యాయని సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి తెలిపారు. విడాకుల కేసులు 4, బ్యాంకు రుణాల కేసులు 27(రికవరీ సొమ్ము రూ.5.76లక్షలు), సివిల్ కేసులు 24, గొడవ కేసులు 48, చెక్‌బౌన్స్ కేసులు 6(రికవరీ సొమ్ము రూ.15.60 లక్షలు), భరణం కేసులు 4, పేకాట కేసులు 61(రికవరీ సొమ్ము రూ.1,24,330) సారా కేసులు 8(రికవరీ సొమ్ము రూ.27 వేలు) పరిష్కారమయ్యాయన్నారు. జూనియర్ సివిల్ జడ్జి శివపార్వతి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రమ్యసాయి, న్యాయవాదులు, పోలీసు అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

రూ.1.25 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం



భూమిపూజ చేస్తున్న ఎంపీ గోరంట్ల మాధవ్, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి

రామగిరి: గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ కృషి చేస్తోందని ఎంపీ గోరంట్ల మాధవ్ తెలిపారు. శనివారం మండలంలోని గంగంపల్లి, ముత్యాలంపల్లి గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు పార్టీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డితో కలసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రూ.1.25 కోట్ల ఎంపీ నిధులతో సీసీ రోడ్లు వేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాలప్ప, సింగల్‌విండో ప్రెసిడెంట్ ముత్యాలు, జెడ్పీటీసీ నాగార్జున, నాయకులు మీనుగ నాగరాజు, నరసింహారెడ్డి, రమేష్, ఓబిరెడ్డి, జేష్ఠ్యరామయ్య, రామలింగారెడ్డి, దాసరిమోహన్, మల్లికార్జున, రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంక్షేమ పథకాలు



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

అమడగూరు: కుల, మత, వర్గ, పార్టీ విభేదాల్లేకుండా ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన టీ పుట్లవాండ్లపల్లి, మలకవారిపల్లి ఎగువతండా, దిగువతండా, మలకవారిపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఇంటి, ఇంటికీ పథకాల బుక్‌లెట్‌ను అందజేసి ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందిన పథకాలు, డబ్బుల వివరాలను తెలియజేశారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా పలువురు గ్రామస్తులు చెప్పిన సమస్యలను ఓపిగ్గా విన్నారు. వెంటనే సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు.

ఎన్నికల్లో ఆశీర్వదించండి

నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ భర్త శివశంకర్‌రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శేషురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, బత్రాజుల సంఘం డైరెక్టర్ మధుసూదన్‌రాజు, రాష్ట్ర మహిళా కార్యదర్శి భారతిరెడ్డి, సర్పంచులు లక్ష్మీనరసమ్మ, శ్రీధర్‌రెడ్డి, షబ్బీర్, మోహన్‌రెడ్డి, ఆదినారాయణ, ఎంపీటీసీ లక్ష్మీపతి, సొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, నాయకులు మాధవరెడ్డి, రంగారెడ్డి, నాగరాజు, ఖాసీంపీరా, హనుమంతరెడ్డి, సేవేనాయక్, ఉత్తప్ప, సిభక్తుల్లా, సుధాకర్‌రాజు, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబరమంటిన వైఎస్సార్‌సీపీ శ్రేణుల సంబరాలు



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నల్లమాడ: వైఎస్సార్ సీపీ పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని రెండోసారి అధిష్టానం ప్రకటించడంతో మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్, బస్టాండ్ కూడళ్ల వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారు. వైఎస్సార్ కూడలి నుంచి బస్టాండ్ కూడలి మీదుగా బీసీ వసతిగృహం వరకు, అక్కడి నుంచి తిరిగి వైఎస్సార్ కూడలి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. జై జగన్, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పొరకల రమణ, సొసైటీ అధ్యక్షుడు ఏ.గంగిరెడ్డి, సర్పంచ్‌లు లింగమూర్తి, బొజ్జేనాయక్, దుద్దుకుంట వెంకటరెడ్డి, కుల్లాయినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓడీచెరువు: వైఎస్సార్‌సీపీ పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేరును శనివారం పార్టీ అధిష్టానం ప్రకటించడంతో మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. కార్యక్రమంలో కన్వీనర్ రాజు నాయుడు, జడ్పీటీసీ దామోదర్ రెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆనంద్ రెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి, మైనారిటీ సెల్ బాబ్‌జాన్, ఎస్సీ సెల్ కన్వీనర్ రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: వైఎస్సార్‌సీపీ పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ప్రకటించడంతో మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలో బీసీ సెల్ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వాల్మీకి నాయకులు శంకర్, ఎల్లప్ప, అశోక్, మారుతీ, వడ్డె మధు, నాగరాజు, కురుబ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి: వైఎస్సార్‌సీపీ పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేరు ఖరారు కావటంతో శనివారం బుక్కపట్నం తేరు కూడలి వద్ద ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టపాసులు పేల్చారు. కార్యక్రమంలో బూత్ లెవల్ మండల మేనేజర్ పతంజలి, మైనార్టీ సెల్ కన్వీనర్ కదీర్, వాణిజ్య విభాగం కన్వీనర్ పెనుజూరి మహేశ్, బట్టల కేశప్ప, అమర్‌నాథ్‌రెడ్డి, నీలూరి ఈశ్వర్, నారాయణస్వామి, నాగభూషణ, డీలర్ నాగభూషణ పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు



పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మక్బూల్ అహ్మద్



మసీదులో ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

కదిరి టౌన్: ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని వైఎస్సార్‌సీపీ కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శనివారం టవర్‌క్లాక్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలన్న దృఢ సంకల్పంతో ఆమరణ నిరహార దీక్ష చేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి సాధిక్‌బాషా, నౌషాద్, ఓం ప్రకాష్, గోపాలకృష్ణ, ఖాదర్, నాగమల్లు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను సీఎం చేసుకుందాం

గాండ్లపెంట: వైఎస్సార్‌సీపీని గెలిపించడం ద్వారా జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ పార్టీ శ్రేణులను కోరారు. శనివారం ఆయన వద్దిరెడ్డిపల్లిలో పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన అందరినీ పేరు పేరునా పలకరించారు. ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఫయాజ్‌అలీ, బీసీ సెల్ కన్వీనర్ నరసింహగౌడ్, ఇక్బాల్, నాగరాజు, స్థానిక నాయకులు సూర్యనారాయణరెడ్డి, రఘునాథరెడ్డి, పోతవాండ్లపల్లి కొండారెడ్డి ఉన్నారు.

మక్బూల్‌ను కలిసిన విద్యార్థి విభాగం నేతలు

కదిరి అర్బన్: వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నూతన కమిటీ సభ్యులు శనివారం ఆ పార్టీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తమపై నమ్మకం ఉంచి జిల్లా కమిటీలో తీసుకున్న పార్టీ పెద్దలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుల రాఘవేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి శివశంకర్ రెడ్డి, కార్యదర్శులు గురుబాషా, విష్ణు, సంయుక్త కార్యదర్శులు రాజశేఖర్, షాకిబ్ తదితరులు ఉన్నారు.

కదిరి టౌన్: పట్టణంలోని ఆలంఖాన్ మసీదులో వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందుల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ముదిగుబ్బ: సంకేపల్లి వద్ద శనివారం బైక్‌ను కారును ఢీకన్న ఘటనలో తండ్రి మృతి చెందాడు.కుమారుడికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు..ముక్తాపురం గ్రామానికి చెందిన బాలాజీ నాయక్(47)కుమారుడు మనోజ్‌నాయక్‌తో కలిసి బైక్‌పై ముదిగుబ్బ నుంచి సంకేపల్లికి బయలుదేరారు. ఈక్రమంలో కారు బైక్‌ను వెనుక నుంచి ఢీకొంది. ఘటనలో బైక్‌పై నుంచి పడిన వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. 108లో వారిని బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స ఫలించకపోవడంతో బాలాజీ నాయక్ మృతి చెందాడు.

నేడు సమన్వయకర్తల పర్యటన

ఎన్‌పీకుంట: వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త బోయ శాంతమ్మ ఆదివారం మండలంలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 7 గంటలకు మేకలచెరువు పంచాయతీలో నాయకులు, కార్యకర్తలతో వారు సమావేశమవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పుట్టపర్తి టౌన్: పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను సీఐ కొండారెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తున్నామన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గాండ్లపెంట: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఏఓ లక్ష్మీప్రియ పేర్కన్నారు. స్థానిక ప్రగతి మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం వైకేపీ, ఎఫ్ఈఎస్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి, ఏఓ, ఇరిగేషన్ ఏఈ అరుణ కుమారి, కార్యదర్శి ఉమ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళ పేరుతో ఇవ్వడం ఎంతో సంతోషకరమన్నారు. ఏపీఎం సూర్యనారాయణ, సీసీలు, మహిళా సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అదృశ్యం

తలుపుల: మండల కేంద్రానికి చెందిన ఓ విద్యార్థిని అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. పూజబజార్‌కు చెందిన షమీరా (17) ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష రాయడానికి శుక్రవారం కదిరికి వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబసభ్యులు తెలిసిన చోటల్లా గాలించినా ప్రయోజనం లేకపోయింది. బాధితురాలి తండ్రి రఫీ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు.

ఎన్నికలపై పోలీసులకు అవగాహన

కదిరి టౌన్: ఎన్నికల విధి, విధానాలపై శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కదిరి డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి అవగాహన కల్పించారు. కదిరి డీఎస్పీ శ్రీలత, దిశా డీఎస్పీ శ్రీనివాసరావు ఎన్నికల్లో చేపట్టాల్సిన పనులను వివరించారు. ఎన్నికల సెల్ సీఐ విక్రమ్, సీఐలు పుల్లయ్య, వెంకటేశ్వర్లు, మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

కదిరి అర్బన్: పౌష్టికాహారంతో ఆరోగ్యం లభిస్తుందని కే. బ్రాహ్మణపల్లి సర్పంచ్ ఖుర్షిద్‌బీ పేర్కొన్నారు. శనివారం కే. బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార పక్షోత్సలకు సర్పంచ్‌తో పాటు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రభావతమ్మ హాజరయ్యారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు.

మాతాశిశు మరణాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రశాంతి నిలయం: ప్రభుత్వ వైద్యశాలల్లో మాతా శిశుమరణాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్.కిష్టయ్య సూచించారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో మాతాశిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు.

పోలీసుల కవాతు

ధర్మవరం అర్బన్: పట్టణంలో శనివారం సాయంత్రం కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని సీఐ అశోక్‌కుమార్ కోరారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ గౌతమ్‌కుమార్, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నాయి.